క్లుప్తంగా

గ్రూప్‌- 2 స్టేట్‌ టాపర్‌ హరవర్ధన్‌రెడ్డికి సన్మానం



హరవర్ధన్‌రెడ్డిని సన్మానిస్తున్న అధ్యాపకులు

కోదాడ: గ్రూప్‌– 2 ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన నారు హరవర్ధన్‌రెడ్డిని మంగళవారం కోదాడలోని కేఆర్‌ఆర్‌ ప్రభుత్వ జూనియర్‌ కళాశాలలో కళాశాల అధ్యాపకులు సన్మానించారు. ఈ సందర్భంగా హరవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రణాళికబద్ధంగా చదవడంతో పాటు సామాజిక అంశాలపై పట్టు సాధిస్తే పరీక్షల్లో విజయం సాధించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌ రమణారెడ్డి, అధ్యాపకులు ఎం. ప్రభాకర్‌రెడ్డి, ఆర్‌.పిచ్చిరెడ్డి, రామరాజు, సతీష్‌, సిబ్బంది శాంతయ్య, చారి, జ్యోతి, మమత పాల్గొన్నారు.

టీబీ వ్యాధిగ్రస్తులకు ఫుడ్‌ బాస్కెట్ల అందజేత

మునగాల : మండలంలోని రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో క్షయవ్యాధితో బాధపడుతున్న 11 మందికి మంగళవారం ఆరోగ్య కేంద్రంలో బ్రూస్‌ ఫౌండేషన్‌ స్వచ్ఛంద సంస్థ (ఎన్జీఓ) తరఫున ఆరునెలలకు సరిపోడ ఫుడ్‌ బాస్కెట్లను జిల్లా పీఓడీటీ (ప్రోగ్రాం ఆఫీసర్‌ డిస్ట్రిక్‌ ట్రైనింగ్‌) అధికారి డాక్టర్‌ శ్రీశైలంయాదవ్‌ అందజేశారు. పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్‌ వినయ్‌, పీహెచ్‌సీ ఆరోగ్య విస్తరణ అధి కారి బి.భాస్కర్‌రాజు, స్టాఫ్‌ నర్స్‌ సునీత, ఫణీంద్ర, బి.పద్మ, లింగయ్య, శాంతయ్య పాల్గొన్నారు.

బొడ్రాయి వార్షికోత్సవ ప్రచార రథం ప్రారంభం

కోదాడరూరల్‌ : ఈ నెల 21న నిర్వహించనున్న కోదాడ పట్టణ బొడ్రాయి 7వ వార్షికోత్సవంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని బొడ్రాయి పునఃప్రతిష్ఠ కమిటీ సభ్యులు కోరారు. మంగళవారం బొడ్రాయి వద్ద వార్షికోత్సవ ప్రచార రథాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. రైతులు, ముత్యాలమ్మ, పునఃప్రతిష్ఠ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్‌కు నాలుగు బహుమతులు



నిర్వాహకుల నుంచి బహుమతులు అందుకుంటున్న విజేతలు

హుజూర్‌నగర్‌ : కోదాడలో జరిగిన రాష్ట్ర స్థాయి క్రీడలు, సాంస్కృతిక పోటీల్లో హుజూర్‌నగర్‌కు నాలుగు బహుమతులు లభించడం అభినందనీయమని ప్రభుత్వ పెన్షనర్ల సంఘం మండల అధ్యక్షుడు చెన్నా సోమయ్య, ప్రధాన కార్యదర్శి కొప్పుల వీరారెడ్డి అన్నారు. మంగళవారం స్థానికంగా వారు విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్ర స్థాయి ఏకపాత్రాభి నయంలో ధర్మారి వెంకటేశ్వర్లకు ప్రథమ బహుమతి, కవితల్లో నందిగామ రత్నకుమార్‌కు తృతీయ బహుమతి, క్యారమ్స్‌ పోటీల్లో వర్ర వెంకట్‌ రెడ్డి, చెస్‌ పోటీలో పారుపల్లి చంద్రశేఖర్‌కు మూడవ బహుమతి లభించినట్లు తెలిపారు.

కాంగ్రెస్‌ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

మోతె : కాంగ్రెస్‌ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని కాంగ్రెస్‌ మోతె మండల అధ్యక్షుడు కీసర సంతోష్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సర్వారం, కూడలి, సిరికొండ, రావికుంటతండా గ్రామాలతో పాటు పలు గ్రామాల్లో ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టే సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఆమన శంకుస్థాపన చేసి మాట్లాడారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని వినతి

కోదాడరూరల్‌ : యాసంగి వరికోతలు ప్రారంభమైనందున ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాలని అఖిల పక్ష రైతు సంఘం నాయకులు కోరారు. ఈమేరకు మంగళవారం కోదాడలోని ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ సూర్యనారాయణకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. రైతులు అమ్మే ధాన్యానికి మిల్లర్లు సరైన ధర చెల్లించేలా చర్యలు తీసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో సన్నరకం హెచ్‌ఎంటీ, చింట్లు ధాన్యాన్ని కొనుగోలు చేసి మద్దతు ధర ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో రైతు సంఘం అఖిలపక్షం నాయకులు బొల్లు ప్రసాద్‌, దొడ్డా వెంకటయ్య, వక్కవంతుల నరసింహారావు, ఉదయగిరి, కొల్లు వెంకటేశ్వరరావు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, ముత్యాలు ఉన్నారు.

విద్యుత్‌ లైన్ల సమస్యలు ఉంటే సమాచారం ఇవ్వండి

నేరేడుచర్ల : వరి కోతలు ప్రారంభమైనందున విద్యుత్‌ లైన్ల సమస్యలు ఉంటే విద్యుత్‌ శాఖ అధికారులకు, సిబ్బందికి సమాచారం అందించాలని ట్రాన్స్‌కో ఇన్‌చార్జ్‌ ఏఈ పందిరి శ్రీనివాస్‌ మంగళవారం కోరారు. వ్యవసాయ క్షేత్రాలలో వరి కోత మిషన్లకు విద్యుత్‌ తీగలు తగిలే అవకాశం ఉంటే ముందుగా విద్యుత్‌ శాఖకు సమాచారం అందించాలని సూచించారు.

యాసంగి వరి కోతలు ప్రారంభం

- గత సీజన్‌కంటే తగ్గిన దిగుబడి
- ఎకరానికి 30 నుంచి 35 బస్తాలు
- మిల్లర్లు ధాన్యం ధరను సైతం తగ్గించారని రైతుల ఆవేదన
- ఆయకట్టులో 40 వేల ఎకరాల వరిసాగు



గరిడేపల్లిలో వరి కోస్తున్న యంత్రం

గరిడేపల్లి : మండల వ్యాప్తంగా యాసంగి వరి కోతలు ప్రారంభమయ్యాయి. సాగర్‌ ఆయకట్టు పరిధి అయిన గరిడేపల్లి, గానుగబండ, సర్వారం, పొనుగోడు, పరెడ్డిగూడెం, ఎల్బీనగర్‌, రాయినిగూడెం, కాచవారిగూడెం, కాల్వపల్లితో పాటు తదితర గ్రామాల్లో గత వారం రోజులుగా వరి కోతలు కొనసాగుతున్నాయి. కూలీల కొరత ఉండడం, పచ్చి ధాన్యాన్ని మిల్లులకు తరలించాలనే ఉద్దేశంతో రైతులు వరి కోత యంత్రంతో పంటను కోపిస్తున్నారు. వరి కోత యంత్రానికి గంటకు రూ. 3వేలు వరకు చెల్లిస్తున్నారు. మరో నెల రోజుల పాటు వరి కోతలు కొనసానున్నాయి. కాగా, ప్రస్తుత రబీ సీజన్‌లో సాగు చేసిన వరి పంట గత సీజన్‌ కంటే 5 నుంచి 10 బస్తాల దిగుబడి తగ్గిందని రైతులు చెబుతున్నారు. ఎకరాకు 30 నుంచి 35 బస్తాలు మాత్రమే దిగుబడి వస్తుందని అంటున్నారు.

ధర తగ్గించిన మిల్లర్లు..

మండల వ్యాప్తంగా 32 గ్రామ పంచాయతీలు ఉండగా, సుమారు 40 వేల ఎకరాల ఆయకట్టులో రైతులు వరిసాగు చేపట్టారు. బోర్లు, బావులు, చెరువులు, సాగర్‌ ఎడమ కాలువ ఆధారంగా రైతులు వరి సాగు చేశారు. ప్రస్తుతం వరి పొలాలు కోత దశకు చేరుకున్నాయి. కోతలు ప్రారంభం అయ్యాయి. కాగా, రైతులు సన్న రకాలైన కావేరి చింట్లు, చిట్టి పొట్టి, సంఘమిత్ర జీఎస్‌ఆర్‌ వంటి వరి రకాల విత్తనాలు సాగు చేశారు. ప్రస్తుతం కోసిన ధాన్యాన్ని మిర్యాలగూడెంలోని రైస్‌ మిల్లులకు తరలించి విక్రయించుకుంటున్నారు. క్వింటాకు ధర రూ 2400 నుంచి రూ. 2420 వరకు ధర వస్తుందని రైతులు చెబుతున్నారు. గత ఏడాది ఇదే సమయంలో రూ.2500 వరకు ధర పెట్టి కొనుగోలు చేసిన మిల్లర్లు ఈ ఏడాది ధర తగ్గించారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

35 బస్తాల దిగుబడి వచ్చింది



ఎకరానికి 35 బస్తాల దిగుబడి మాత్రమే వచ్చింది. గత ఏడాది యాసంగిలో ధాన్యానికి క్వింటాకు రూ. 2500 ధర వచ్చింది. ప్రస్తుతం కేవలం రూ. 2400 కే మిల్లర్లు కొనుగోలు చేస్తున్నారు. ధర రూ.2600 వరకు పెంచితే బాగుంటుంది. పెట్టుబడులు అధికంగా పెట్టాం. మంచి ధర చెల్లిస్తే గిట్టుబాటు అవుతుంది. మిల్లర్లు ధాన్యం ధర పెంచాలి.

– కాకునూరి సైదులు, రైతు, గరిడేపల్లి

ఘనంగా ఏక్‌ భారత్‌ శ్రేష్ఠ భారత్‌



హర్యానా సంప్రదాయ నృత్యం చేస్తున్న విద్యార్థినులు

గరిడేపల్లి : పీఎంశ్రీ పథకంలో భాగంగా ఏక్‌ భారత్‌ శ్రేష్ఠ భారత్‌ కార్యక్రమాన్ని గరిడేపల్లి మండలంలోని గడ్డిపల్లి మోడల్‌ స్కూల్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు హర్యానా భాష, సాంస్కృతిక కళలు, ప్రత్యేకంగా హర్యానా నృత్యాన్ని ప్రదర్శించి ఆకట్టుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్‌ ప్రసన్నకుమారి మాట్లాడుతూ.. పీఎంశ్రీ పథకం.. భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటే విధంగా విద్యార్థులకు కొత్త అనుభవాన్ని అందిస్తుందన్నారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్లు ఆది చిన్న బాలయ్య, నాగుల్‌మీరా, రమేష్‌, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల కోసం 'చావా' చిత్రం ప్రదర్శన

నేరేడుచర్ల : పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాలయాల్లో చదువుతున్న విద్యార్థుల కోసం మంగళవారం నేరేడుచర్లకు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త రాచకొండ శ్రీనివాస్‌రావు సహకారంతో పట్టణంలోని వెంకటరమణ థియేటర్‌లో చావా చిత్రాన్ని ఉచితంగా ప్రదర్శించారు. దేశం కోసం శంభాజీ మహారాజ్‌ చేసిన పోరాటాన్ని విద్యార్థులు ఆసక్తిగా సినిమాలో తిలకించారు. ఆరోగ్య భారతి బాధ్యులు రంగాచార్యులు, న్యాయవాది గూడూరు శ్రీనివాస్‌రావు, ఆర్‌ఎస్‌ఎస్‌ కార్యకర్తలు మాశెట్టి మోహన్‌, రాము, శ్రీనివాస్‌, నాగిరెడ్డి, మోహన్‌రెడ్డి, వాసు, అనిల్‌, సుబ్రహ్మణ్యం తదితరులు ఉన్నారు.

పాఠశాలలకు పరీక్ష సామగ్రి అందజేత

నడిగూడెం : ఈ నెల 21 నుంచి 10వ తరగతి పరీక్షలు ఉన్నందున ప్రభుత్వ పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం నుంచి మంజూరైన పరీక్ష సామగ్రిని మంగళవారం మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు మండల విద్యాధికారి బి.ఉపేందర్‌రావు అందజేశారు. కార్యక్రమంలో సీఆర్‌పీలు నందిగామ రామారావు, రాజుల గురుస్వామి, ఎంఎస్‌.నాగరాజు, అంజన్‌, సత్యనారాయణ, అనూష పాల్గొన్నారు.

మునగాలలో..

మునగాల : మండలంలో గల పదకొండు జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాలలతో పాటు కేజీబీవీ, మోడల్‌ స్కూల్‌లో పదవ తరగతి విద్యనభ్యసించే విద్యార్థులకు అవసరమైన పరీక్ష సామగ్రిని మంగళవారం మునగాల ఎమ్మార్సీ కార్యాలయంలో ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. పరీక్ష సామగ్రి కిట్‌లో ప్యాడ్‌, పెన్సిల్‌, స్కేల్‌, బ్లాక్‌ పెన్‌, జామెట్రీ బాక్స్‌, ఐదు బ్లూ పెన్నులు ఉంటాయని ఎంఈఓ తెలిపారు. కార్యక్రమంలో స్కూల్‌ కాంప్లెక్స్‌ ప్రధానోపాధ్యాయుడు వి.గోవర్దన్‌, సీఆర్పీ రాజేంద్రప్రసాద్‌, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



నడిగూడెం : విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ చేస్తున్న హెచ్‌ఎం శారద



నేరేడుచర్ల : సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థినులు

నేరేడుచర్ల : విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మండల విద్యాధికారి పి. సత్యనారాయణరెడ్డి అన్నారు. మంగళవారం నేరేడుచర్లలోని జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పాఠశాల వార్షికోత్సవంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా వెంకటేశ్వర్లు కళా బృందం బుర్ర కథ ప్రదర్శించి ఆకట్టుకున్నారు. ప్రధానోపాధ్యాయుడు బట్టు మధు, నేరేడుచర్ల ఎస్‌ఐ రవీందర్‌నాయక్‌, మున్సిపల్‌ మాజీ చైర్మన్‌ బచ్చలకూరి ప్రకాశ్‌, మాజీ కౌన్సిలర్లు కొణతం చిన వెంకట్‌రెడ్డి, రణపంగ నాగయ్య ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో వీడ్కోలు వేడుక..

నేరేడుచర్ల : మండలంలోని మేడారం గ్రామంలో గల జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు మంగళవారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కట్ట పరశురాములు, ఉపాధ్యాయులు నవ్య, సత్యనారాయణ, కవిత, శ్రీనివాస్‌, గురువయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

రామాపురం జెడ్పీహెచ్‌ఎస్‌లో..

చిలుకూరు : మండలంలోని రామాపురం జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు మంగళవారం వీడ్కోలు పార్టీని ఘనంగా నిర్వహించారు. పాఠశాల హెచ్‌ఎం ఎస్‌జీ శివకుమారి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గరిడేపల్లి : మండలంలోని పొనుగోడు జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు మంగళవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయురాలు నర్సకుమారి, ఉపాధ్యాయులు కట్ట శ్రీను, ప్రభాకర్‌, నిమ్మల శ్రీనివాస్‌, పి.శ్రీనివాస్‌, నగేష్‌ మణికుమారి, కోటేశ్వరరావు, జ్యోతి, రాంప్రసాద్‌, కోటి తదితరులు పాల్గొన్నారు.

నడిగూడెం : మండలంలోని రత్నవరం జిల్లా పరిషత్‌ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు మంగళవారం వీడ్కోలు కార్యక్రమంలో నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు జి.శారద పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటాచారి, ప్రమీల, రజిని, కృష్ణవేణి, నారాయణరావు, నరేంద్ర, కరుణాకర్‌, పుల్లయ్య, సీఆర్‌పీ నందిగామ రామారావు పాల్గొన్నారు.

పరీక్ష ప్యాడ్ల పంపిణీ



మఠంపల్లి : విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేస్తున్న నాయకులు

హుజూర్‌నగర్‌ (చింతలపాలెం) : చింతలపాలెం మండలంలోని తమ్మారం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నక్కగూడెంకు చెందిన బీఆర్‌ఎస్‌ నాయకుడు తోట శ్రవణ్‌ మంగళవారం పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, బీఆర్‌ఎస్‌ నాయకులు నగేష్‌ రాథోడ్‌, నాగునాయక్‌, నరేష్‌, నాగరాజు, నాగేంద్రబాబు, పాపారావు, శేఖర్‌, చిట్టిబాబు, చెంచాయా, గోపి పాల్గొన్నారు.

మఠంపల్లి : మండలంలోని బక్కమంతులగూడెం సమీపంలో గల కస్తూరిబా గాంధీ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు గుండ్లపల్లికి చెందిన మాజీ ఎంపీటీసీ గుండా వెంకటరమణబ్రహ్మారెడ్డి అందజేసిన పరీక్ష సామగ్రిని యూత్‌ కాంగ్రెస్‌ మండల అధ్యక్షుడు ప్రేమ్‌కుమార్‌, నాయకులు మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు రవీందర్‌నాయక్‌, రమేష్‌నాయక్‌, గోపీనాయక్‌, హెచ్‌ఎం విజయకుమారి, ఉపాధ్యాయులు సల్మా, గంగా, ఫర్జానా, సుజాత, పుష్ప, త్రివేణి, విద్యార్థులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని సీపీఎం నాయకుల వినతి

కోదాడ : మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, ఎన్నికల సమయంలో కాంగ్రెస్‌ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఎం నాయకులు కోరారు. ఈమేరకు మంగళవారం కోదాడ మున్సిపల్‌ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మేదరమెట్ల వెంకటేశ్వరరావు, జుట్టుకొండ బసవయ్య, ముత్యాలు, బ్రహ్మయ్య, దాసరి శ్రీనివాస్‌, రాముడు, రామారావు, సతీష్‌, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కొక్కిరేణిలో..

మునగాల : మండలంలోని కొక్కిరేణిలో సీపీఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పోరుబాట కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేలో గుర్తించిన సమస్యలను పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శి దేవిరెడ్డి వీరారెడ్డికి వినతిపత్రం అందజేశారు. సీపీఎం మండల కమిటీ సభ్యుడు నందిగామ సైదులు, పార్టీ నాయకులు రేఖ లింగయ్య, రావులపెంట వెంకన్న, బ్రహ్మం, శంభయ్య, గురుమూర్తి, హుస్సేన్‌, చిన రాములు, శేషగిరి, శ్రీను పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

హుండీల ఆదాయం లెక్కింపు

హుజూర్‌నగర్‌ : పట్టణంలోని శ్రీవేణుగోపాల శ్రీసీతారామచంద్రస్వామి, శివాలయం హుండీల ఆదాయాన్ని మంగళవారం ఆయా ఆలయాల అధికారులు లెక్కించారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ గుజ్జుల కొండారెడ్డి మాట్లాడుతూ రామాలయం హుండీ ఆదాయం రూ.53,535, శివాలయం హుండీ ఆదాయం రూ.43,289 వచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఈఓ టీవీ చలపతి, పూజారులు, స్థానికులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌ సరఫరాలో అంతరాయం

మునగాల : మండలంలోని రేపాల విద్యుత్‌ సబ్‌స్టేషన్‌లో మరమ్మతు పనులు చేపట్టాల్సి ఉన్నందున సబ్‌స్టేషన్‌ పరిధిలో బుధవారం సాయంత్రం నాలుగు గంటల నుంచి ఆరు గంటల వరకు విద్యుత్‌ సరఫరా నిలిపివేయబడుతుందని మండల ట్రాన్స్‌కో ఏఈ వికాస్‌ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రేపాల సబ్‌స్టేషన్‌ పరిధిలో ఉన్న రేపాల, విజయరాఘవపురం, జగన్నాథపురం, కలకోవ, సీతానగరం, నరసింహులగూడెం గ్రామాలతో పాటు వ్యవసాయానికి విద్యుత్‌లో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు.

కేటీఆర్‌ పర్యటనను విజయవంతం చేయాలి

గరిడేపల్లి : బీఆర్‌ఎస్‌ వర్కింగ్‌ ప్రెసిడెంట్‌ కేటీఆర్‌ ఈ నెల 20న సూర్యాపేట జిల్లా కేంద్రానికి రానున్నారని, ఆయన పర్యటనను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్‌ పార్టీ మండల అధ్యక్షుడు గుగులోతు కృష్ణానాయక్‌, మార్కెట్‌ కమిటీ మాజీ చైర్మన్‌ కడియం వెంకటరెడ్డి కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. కార్యక్రమంలో పీఏసీఎస్‌ చైర్మన్‌ వీరంరెడ్డి శంభిరెడ్డి, ప్రమీల, వెంకటరమణారెడ్డి, జ్యోతి, మాశెట్టి శ్రీహరి, రామ్‌సైదులు, కడియం వెంకట్‌రెడ్డి, జ్యోతి, రామకృష్ణ, భాస్కర్‌, సైదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేపు పశువైద్య శిబిరం

చిలుకూరు : మండలంలోని నారాయణపురం గ్రామంలో గురువారం కోదాడ వ్యవసాయ మార్కెట్‌ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు మార్కెట్‌ కమిటీ డైరెక్టర్‌ తమ్మనబోయిన వీరబాబు మంగళవారం విలేకరులకు తెలిపారు. ఈ శిబిరంలో పశువులకు చికిత్స నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. పాడి రైతులు ఈ ఉచిత పశువైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

కవిత పోరాటంతోనే రెండు బీసీ బిల్లులు

గరిడేపల్లి : ఎమ్మెల్సీ కవిత పోరాటంతోనే అసెంబ్లీలో రెండు వేర్వేరు బీసీ బిల్లులు ఆమోదం పొందాయని జాగృతి జిల్లా కోకన్వీనర్‌ కె. గోవర్ధన్‌ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. బీసీల కోసం ఎమ్మెల్సీ కవిత చేసిన ఉద్యమానికి ప్రభుత్వం తలొగ్గిందన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లు సంపూర్ణంగా అమలయ్యే వరకు బీసీలు జాగ్రత్తతో ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు.

అక్రమ అరెస్టులు ప్రజాస్వామ్య విరుద్ధం

కోదాడరూరల్‌ : అక్రమ అరెస్టులు ప్రజాస్వామ్య విరుద్ధమని బీఆర్‌ఎస్‌ యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు ఇమ్రాన్‌ఖాన్‌ అన్నారు. నిరుద్యోగుల సమస్యల పరిష్కారించాలని డిమాండ్‌ చేస్తూ అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో మంగళవారం బీఆర్‌ఎస్‌వీ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్ట్‌ చేసిన పోలీస్‌ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా ఇమ్రాన్‌ ఖాన్‌ మాట్లాడారు. అరెస్టయిన వారిలో ఆసిఫ్‌, నసీర్‌, రాహుల్‌, వంశీ, ప్రభు, హేమంత్‌ ఉన్నారు.

బీఆర్‌ఎస్‌ నేతల ముందస్తు అరెస్ట్‌

నేరేడుచర్ల : అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో నేరేడుచర్ల మండలంలో పలువురు బీఆర్‌ఎస్‌ నేతలను మంగళవారం పోలీసులు ముందస్తుగా అరెస్ట్‌ చేసి పోలీస్‌ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్‌ అసెంబ్లీ నియోజకవర్గ నాయకులు రాపోలు నవీన్‌ మాట్లాడుతూ కాంగ్రెస్‌ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక పాలనను కొనసాగిస్తుందని ఆరోపించారు. బీఆర్‌ఎస్‌ నాయకులు పల్లెపంగ నాగరాజు, సాయి, ఇంజమూరి రాజేష్‌, హుస్సేన్‌, అప్సర్‌, బాషానాయక్‌ ఉన్నారు.

'డబుల్‌' ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి

హుజూర్‌నగర్‌రూరల్‌ : డబుల్‌ బెడ్‌ రూం ఇళ్లు అసాంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారాయని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగారపు పాండు అన్నారు. మండలంలోని సీతారాంపురంలో అసంపూర్తిగా ఉండి శిథిలావస్థకు చేరిన డబుల్‌ బెడ్‌రూం ఇళ్లను మంగళవారం గ్రామస్తులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసి పేదలకు పంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్‌ చేశారు. ఆయన వెంట సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, పార్టీ మండల కార్యదర్శి హుస్సేన్‌, తదితరులు ఉన్నారు.

ముగిసిన వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు



కోదాడరూరల్‌ : పవళింపు సేవలో పాల్గొన్న చైర్మన్‌ దంపతులు

కోదాడరూరల్‌ : మండలంలోని తొగర్రాయిలో గల ప్రాచీన రుక్మిణి సత్యభామ గోదాదేవి సమేత సంతాన వేణుగోపాలస్వామి వార్షిక కల్యాణ బ్రహ్మోత్సవాలు మంగళవారం ముగిశాయి. ఈ సందర్భంగా పవళింపు సేవ నిర్వహించారు. అనంతరం ఆలయంలో ఉన్న కార్యసిద్ధి హనుమంతుల వారి వార్షికోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. క్షేత్ర పాలకుడైన ఆంజనేయస్వామికి విశేష ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. స్వామి వారికి జడ వెంకటేష్‌ అనురాధ దంపతులు పట్టు వస్త్రాలు సమర్పించారు. శ్రీరామ భజన, హరిహర భజమండలి కార్యకర్తలు 41 సార్లు హనుమాన్‌ చాలీసా పారాయణం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్‌ అమరనాయిని వెంకటేశ్వరరావు, వీరబాబు, నరసయ్య, అనిత, అరుణ, శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

రేపాలలో ముగిసిన బ్రహ్మోత్సవాలు

మునగాల : మండలంలోని రేపాల శివారులో స్వయంభూ శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఈనెల 9న ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు మంగళవారం ముగిశాయి. స్వామివారిని భక్తులు ఊరేగింపుగా నడిగూడెం మండలం సిరిపురం గ్రామానికి తోడ్కొని వెళ్లారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్‌ సారిక చినరామయ్య యాదవ్‌ మాట్లాడుతూ.. బ్రహ్మోత్సవాల నిర్వహణలో పాలుపంచుకున్న ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, గ్రామ పెద్దలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి



మునగాలలో తహసీల్దార్‌ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

మునగాల : ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అధికార యంత్రాంగం కృషి చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి డిమాండ్‌ చేశారు. ఈమేరకు మంగళవారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో మునగాల తహసీల్దార్‌ కార్యాలయం ఎదుట నిర్వహించిన ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎండలు తీవ్రంగా ఉన్నందున నీటి ఎద్దడిని నివారించే చర్యలు చేపట్టాలని, సాగు నీరు అందక పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30వేల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్‌ చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌ వి.ఆంజనేయులుకు అందజేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు, జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూరి స్వరాజ్యం, జె.విజయలక్ష్మి, షేక్‌ సైదా, నాయకులు చందా చంద్రయ్య, దేవరం వెంకటరెడ్డి, బి.ఉపేందర్‌, ఎస్‌.సైదులు, టి.సతీష్‌, ఆర్‌.లింగయ్య, ఎస్‌.పిచ్చయ్య, ఎస్‌.నర్సయ్య, జి.వినోద్‌, ఆర్‌.శేఖర్‌రెడ్డి, బి.సుందరయ్య పాల్గొన్నారు.

సర్వారంలో తాగునీటికి తిప్పలు



పక్క వీధి నుంచి నీటిని తెచ్చుకుంటున్న మహిళలు

గరిడేపల్లి : మండలంలోని సర్వారం గ్రామంలో నార్ల వెంకయ్య బజార్‌లో గత ఏడాదిగా తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఏడాది క్రితం తాగు నీరు సరఫరా చేసే పైపులు పగిలాయి. నాటి నుంచి పైప్‌లైన్‌ మరమ్మతు పనులు పూర్తి నీటిని అందించడంలో అధికారులు విఫలమయ్యారు. వేసవి కాలం వచ్చినా అధికారులు మంచినీటి సమస్యను పరిష్కరించ కలేకపోయారు. దీంతో ప్రజలు ప్రతి రోజు పక్క బజార్‌లోని నల్లా నుంచి నీటిని తెచ్చుకుంటున్నారు. ఇప్పటికైనా సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి పోలగాని గురవయ్యను వివరణ కోరగా సమస్య తన దృష్టికి వచ్చిందని పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు.

ఆంజనేయుడికి నాగవల్లీ దళార్చన



గోపాలపురంలో పూజలో పాల్గొన్న భక్తులు

హుజూర్‌నగర్‌రూరల్‌ : మండలంలోని బూరుగడ్డలో గల శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాల స్వామి, గోపాలపురంలోని శ్రీఆంజనేయస్వామి దేవాలయాల్లో ఆంజనేయస్వామికి నాగవల్లీ దళాలతో మంగళవారం సహస్ర నామార్చన నిర్వహించారు. ఆంజనేయస్వామికి పంచామృతాలు, 108 తమలపాకులతో అభిషేకం చేశారు. బూరుగడ్డ ఆలయ చైర్మన్‌ యరగాని గురవయ్యగౌడ్‌, ఆలయాల ఈఓలు ఎంపి లక్ష్మణరావు, చలపతి, అర్చకులు హరీష్‌కుమార్‌చార్యులు, అలహరి నర్సింహాచార్యులు, అన్వేష్‌కుమార్‌చార్యులు, ధర్మకర్తలు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

తిరుకల్యాణ కరపత్రం ఆవిష్కరణ

బూరుగడ్డలోని శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి ఆలయంలో ఏప్రిల్‌ 8 నుంచి 16 వరకు స్వామివారి తిరుకళ్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు ఈఓ ఎంపి లక్ష్మణరావు మంగళవారం తెలిపారు. అనంతరం తిరుకల్యాణ మహోత్సవ కరపత్రాన్ని ఆలయ చైర్మన్‌ యరగాని గురవయ్యగౌడ్‌, ధర్మకర్తలతో కలిసి ఆవిష్కరించి మాట్లాడారు. అర్చకులు, ధర్మకర్తలు, భక్తులు పాల్గొన్నారు.

అభయాంజనేయస్వామి ఆలయంలో పూజలు

కోదాడరూరల్‌ : పట్టణ పరిధిలోని శ్రీరంగాపురంలో గల అభయాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం ఆలయ పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజలో పట్టణ నూతన సీఐ శివశంకర్‌ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఐని ఆలయ పాలకవర్గ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ గౌరవ అధ్యక్షుడు ఎర్నేని వెంకటరత్నంబాబు, చైర్మన్‌ కుర్రి గోపులు, వంగవీటి శ్రీనివాస్‌, వెంకటరెడ్డి, గోవిందరెడ్డి, నరసింహారావు, రావెళ్ల కృష్ణారావు, లైటింగ్‌ ప్రసాద్‌, విద్యాసాగర్‌ ఉన్నారు.

చిలుకూరులో..

చిలుకూరు : మండల కేంద్రంలోని కాలువ ఒడ్డున గల శ్రీఅభయాంజనేయస్వామి దేవాలయంలో మంగళవారం ఆలయ పూజారి రజినీకాంత్‌ ఆచార్యులు ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

చర్యలు తీసుకోవాలని ఆర్డీఓకు ఫిర్యాదు

హుజూర్‌నగర్‌ : ప్రభుత్వ భూమిని ఫోర్జరీ పత్రాలతో సేల్‌ డీడ్‌గా మార్చిన మేళ్లచెరువుకు చెందిన సిమెంట్‌ పరిశ్రమ యజమాని, రిజిస్ట్రేషన్‌కు సహకరించిన అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని న్యాయవాది కమతం నాగార్జున కోరారు. ఈమేరకు మంగళవారం హుజూర్‌నగర్‌ ఆర్‌డీఓ శ్రీనివాసులుకు ఫిర్యాదు చేశాడు. ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. మేళ్లచెరువు రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్‌ 876లో 10 ఎకరాల ప్రభుత్వ భూమికి ఫోర్జరీ పత్రాలు సృష్టించారని ఆరోపించారు. ఈ సర్వే నంబర్లలో మొత్తం 446 ఎకరాల ప్రభుత్వ (బంచరాయి) భూమి ఉండగా, 10 ఎకరాల ప్రభుత్వ భూమి హైదరాబాద్‌కు చెందిన భుజంగరావు అనే వ్యక్తి రామేశ్వరావుకు విక్రయించినట్లు రెవెన్యూ, సబ్‌ రిజిస్టర్‌ అధికారులను తప్పుదోవ పట్టించి ప్రభుత్వ భూమికి సేల్‌ డీడ్‌ నిర్వహించినట్లు ఆరోపించారు. భూమిని కబ్జా చేసి సిమెంట్‌ పరిశ్రమ ప్రధాన గేటు నిర్మించారని, ఆ అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చి వేయాలని అధికారులను కోరారు.

గరుడవాహనంపై స్వామివారి ఊరేగింపు



గరుడవాహనంపై స్వామివారిని ఊరేగిస్తున్న అర్చకులు, భక్తులు

మఠంపల్లి : మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కల్యాణాన్ని మంగళవారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. కల్యాణ వేడుకలో భాగంగా ఎదుర్కోళ్ల మహోత్సవం, మంగళ్యధారణ, తలంబ్రాల క్రతువును నిర్వహించారు. అనంతరం శ్రీస్వామి అమ్మవార్లను గరుడవాహనంపై తిరుమాడ వీధుల్లో ఊరేగించారు. క్షేత్రపాలకుడైన శ్రీఆంజనేయస్వామికి తమలపాకులతో అర్చనలు చేశారు. ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్‌, ఈఓ నవీన్‌కుమార్‌, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

బస్సు సౌకర్యం కల్పించాలి

గరిడేపల్లి : మండలంలో అంతర్గత రోడ్లు నిర్మించి అన్ని గ్రామాలకు పల్లె వెలుగు బస్సుల సౌకర్యం కల్పించాలని సీపీఎం మండల కార్యదర్శి ఎస్‌కే యాకూబ్‌ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తహసీల్దార్‌ కార్యాలయం ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టి అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. తుమ్మల సైదయ్య, కానాల సోమయ్య, అంబటి భిక్షం, అర్జున్‌, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌, సైదులు పాల్గొన్నారు.

24న 'చలో పార్లమెంట్‌'

నేరేడుచర్ల : ట్రాన్స్‌ పోర్ట్‌ రంగంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై ఈనెల 24న తలబెట్టిన చలో పార్లమెంట్‌ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ సూర్యాపేట జిల్లా కార్యదర్శి రాంబాబు పిలుపునిచ్చారు. మంగళవారం నేరేడుచర్లలో ట్రాన్స్‌ పోర్ట్‌ రంగం కార్మికులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని మాట్లాడారు. సీఐటీయూ మండల కన్వీనర్‌ నీలా రామ్మూర్తి, శంభిరెడ్డి, డి.శ్రీను, హుస్సేన్‌, కార్మికులు ఉన్నారు.